

# టుడే వినోదం

## అన్నపూర్ణలో పవన్.. సడన్‌గా షాకిచ్చిన మెగాస్టార్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌రాజకీయాల్లోకి వచ్చాక అధికారంలోకి రావడం, డిప్యూటీ సీఎం కావడం చకచకా జరిగిపోయిన విషయం తెలిసిందే. ఈక్రమంలో వాయిదా పడ్డ సినిమాలను పూర్తి చేసే పనిలో ఉన్న ఆయన ఇప్పుడు వాటి చిత్రీకరణలో బిజీగా ఉండగా హరిహర వీరమల్లు ఓజీ చిత్రాల షూటింగ్‌లను పూర్తి చేశారు. ఆపై చివరగా బ్యాలెన్స్ ఉన్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్‌లో ఇటీవలే అడుగు పెట్టాడు.హరీష్ శంకర్(దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది. పవన్ సరసన శ్రీలీల నటిస్తోంది. కోలీవుడ్‌లో భారీ విజయాన్ని అందుకున్న తేరి సినిమాకు రీమేక్ గా తెరకెక్కుతున్న ఆ చిత్రం లైన్‌ను మాత్రమే తీసుకుని హరీష్.. తన స్టైల్ లో రూపొందిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ఫస్ట్ గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి కూడా. %అయితే తాజాగా ప్రారంభమైన ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతుండగా పవన్, శ్రీలీల ప్రధాన తారాగణం అంతా పాల్గొనగా ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోలో షూటింగ్ జరుగుతుంది. ఈ క్రమంలో ఈ సినిమా సెట్‌కు చిరంజీవి సడన్‌గా ఎంట్రీ ఇచ్చి అక్కడి వారిని అశ్చర్య పరిచారు. పవన్‌తో కలిసి సెట్‌లో కలియ తిరిగారు ఆపై తమ్ముడు పవన్ నటనను, మూవీ చిత్రీకరణ తీరును ఆయన దగ్గరుండి గమనించారు. పవన్‌తో కాసేపు ముచ్చటించారు. ఆపై అందరికి ఆల్ ది బెస్ట్ చెప్పి అక్కడి నుంచి వెళ్లి పోయారు. ఇందుకు సంబంధించిన ఫొటో బయటకు రావడంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఫొటో హల్ చల్ చేస్తోంది.

## డాన్ లీతో.. తరుణ్ ఫోటో వైరల్! సోషల్ మీడియాలో రచ్చరచ్చ

ఒకనాటి చైల్డ్ ఆర్టిస్ట్ ఆపై హీరోగా బ్లాక్ బస్టర్ చిత్రాలతో టాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన తరుణ్ సుమారు దశాబ్దంగా సినిమాల్లో కనిపించడం పూర్తిగా బంద్ చేశారు. కానీ తరుచూ ఎక్కడో అక్కడ వార్తల్లో వినిపిస్తూ, కనిపిస్తూ తన అభిమానులను పలకరిస్తూ వస్తున్నాడు. టాలీవుడ్‌లో జరిగే ఈవెంట్లకు సైతం హాజరవుతున్నారు. అయితే తాజాగా తరుణ్ సోషల్ మీడియాలో పెట్టిన ఫొటోతో సోషల్ మీడియా షేక్ అవుతోంది. %ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన తరుణ్ లాస్ వేగాస)లో సౌత్ కొరియా అగ్ర నటుడు డాన్ లీ ని కలిసి ఆయనతో ఫొటో దిగారు. ఆ చిత్రం కాసత్ సామాజిక మాద్యమాల్లోకి చేరి ఇప్పుడు పెద్ద రచ్చే చేస్తుంది. ఆ ఫొటో చూసిన వాళ్లంతా షేర్ చేస్తూ పెద్ద హంగామే సృష్టిస్తున్నారు. మిమ్మల్ని ఇలా చూడడం హ్యాపీగా ఉందని, మళ్లీ సినిమాలు చేయాలని కామెంట్లు పెడుతున్నారు. %ఇదిలాఉంటే.. డాన్లీ




ఇప్పటికే అనేక కొరియన్ సినిమాలతో ఇండియన్ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యాడు. ఆయన నటించిన సినిమాలు అనేకం ఓటీటీలో మంచి ఆదరణను దక్కించుకున్నాయి.

## రాజీవ్ హత్య వెనుక.. ఏం జరిగింది! ఓటీటీకి.. వచ్చేస్తోన్న వెబ్ సిరీస్




చాలాకాలం తర్వాత ఓ బయోపిక్ లాంటి వెబ్ సిరీస్ డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేస్తుంది. భారత మాజీ ప్రదానమంత్రి రాజీవ్ గాంధీ హత్య నేపథంయలో అనిరుధ్య మిత్ర రచించిన బెస్ట్ సెల్లింగ్ బుక్ 'నైన్టీ డేస్' ఆధారంగా 'ది హంట్: ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస ను తెరకెక్కించారు. జాతీయ అవార్డు గ్రహీత నాగేష్ కుకునూర్ దర్శకత్వం వహించాడు. సాహిల్ వైద్ భగవతి పెరుమాళ్ , డానిష్ ఇక్బాల్ గిరీష్ శర్మ, విద్యుత్ గార్గ్, షిఫ్ ముస్తఫా, అంజనా బాలాజీ, బి. సాయి దినేష్, శ్రుతి జయన్, గౌరీ మీనన్ కూడా కీలక పాత్రల్లో నటించారు. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ తో కలిసి కుకునూర్ మువీస్ ఈ సిరీస్‌ను నిర్మించింది. %కాగా..ఈ 'ది హంట్: ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్' సిరీస్ జూలై 4 నుంచి సోనీ లివ్ ఓటీటీలో హిందీతో పాటు తెలుగు ఇతర భాషల్లోనూ స్ట్రీమింగ్ కానుంది. రాజీవ్ హత్య అనంతరం నిందితులను ఏవిధంగా పటటుకున్నారు, వాళ్లు ఎంతమంది ఉన్నారు, ఎంతమందిని పట్టుకో గలిగారు అనే కథతో నిజ జీవిత ఘటనలతో రూపొందించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే విడుదల చేసినట్రైలర్ సిరీస్‌పై ఆసక్తి పెంచింది కూడా. అయితే ఈ కేసుని ఛేదించే క్రమంలో కి నాయకత్వం వహించిన . కార్తికేయన్ పాత్ర పోషించిన అమిత్ సియాల్ ఈ షో గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.




## మరో ప్రపంచంలోకి.. తీసుకెళ్లే విధంగా !అందుకే విశ్వంభర ఆలస్యం

ఈ సంవత్సరం ఇప్పటికే అర్థ భాగం ఆరు నెలలు పూర్తి అయింది. ఈ క్రమంలో టాలీవుడ్‌లో సంక్రాంతి, సమ్మర్ సీజన్‌లు ముగియడంతో పెద్ద సినిమాల విడుదలకు బ్రేక్ పడినట్లే అయితే ఇప్పటి నుంచే దసరా, దీపావళికి సంబంధించిన సినిమాల వివరాలు రిలీజ్ డేట్లు వస్తున్నాయి. కానీ చిరంజీవి నటిస్తున్న సోషియో ఫ్యాంటసీ చిత్రం 'విశ్వంభర' రిలీజ్ డేట్ మాత్రం డైలామాలో ఉంది. ఇప్పటికే విడుదల కావాల్సిన ఈ సినిమా రిలీజ్ డేట్ ఎప్పుడొస్తుందా? అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే.. ఈ సినిమా షూటింగ్ దాదాపు పూర్తవగా, 90 శాతం షూటింగ్ ఇండోర్‌లోనే జరిగింది. కొద్ది ప్యాచ్ వర్క్ మాత్రమే బాకీ ఉంది. %ఇదిలాఉంటే ఈ యేడు మొదట్లో విడుదల చేసిన టీజర్‌లో విజువల్స్ తేలిపోయినట్లు వ్యతిరేకతను తీసుకువచ్చింది. దీంతో మేకర్స్ మరింత జాగ్రత్త పడి సినిమా విడుదలను వాయిదా వేసి మరో కంపెనీతో సీజీ పనులు చేసే పనుల్లో బిజీగా ఉన్నారు. వాటి నుంచి అవుట్ పుట్ వచ్చాకే రిలీజ్ డేట్ ప్రకటించాలని చిరంజీవి నిర్ణయించుకొన్నారట. ఒకసారి సీజీ వర్క్ వచ్చి అది నచ్చక మళ్లీ వెనక్కి పంపి, మళ్లీ రిలీజ్ డేట్ మార్చి.. ఈ రచ్చంతా ఎందుకు? సినిమా మొత్తం చూసుకొన్న తరవాత అప్పుడు రిలీజ్ డేట్ ప్రకటిద్దాం అని పక్కా ప్రణాళిలతో ఉన్నారట చిరు. యూవీ క్రియేషన్స్ కూడా ఇదే మాటకు కట్టుబడి ఉందని తెలుస్తోంది. జూలై, ఆగస్టు ఈ రెండు నెలలు 'విశ్వంభర' రావడానికి అవకాశం ఉంది.

## తమ్ముడు ప్రేక్షకులను మెప్పిస్తాడు




'నా గత చిత్రాలు ప్రేక్షకులకు ఆనందాన్ని కలిగించలేదు. కానీ 'తమ్ముడు' సినిమా మిమ్మల్ని నిరాశ పరచదు. దర్శకుడు వేణు శ్రీరామ్ ఆద్యంతం వినోద ప్రధానంగా సాగే కుటుంబ కథా చిత్రంగా తీర్చిదిద్దారు. ఇక నుంచి మంచి కథలతో మీ ముందుకు వస్తాను' అని హీరో నితిన్ అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'తమ్ముడు' చిత్రం ఈ నెల 4న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. నితిన్ మాట్లాడుతూ '80 రోజులు అడవుల్లోనే ఉండి ఎన్నో ఇబ్బందులకు ఓర్చుకొని 'తమ్ముడు' షూటింగ్ పూర్తి చేశాం' అని అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ 'చిత్రబృందం కష్టం వల్లే 'తమ్ముడు' సినిమా అవుట్‌పుట్ బాగా వచ్చింది. దర్శకుడు శ్రీరామ్ వేణు తన విజన్‌ను అద్భుతంగా తెరపైకి తెచ్చారు. ఈ సినిమా సక్సెస్ క్రెడిట్ పూర్తిగా ఆయనకే దక్కుతుంది. నితిన్‌కు ఇది కమ్‌బ్యాక్ మూవీ అవుతుంది. రామ్‌చరణ్‌తో ఓ సూపర్‌హిట్ మూవీ చేయబోతున్నాం. త్వరలో వివరాలు ప్రకటిస్తాం' అని చెప్పారు. శిరీష్ మాట్లాడుతూ "తమ్ముడు'తో నితిన్‌కు హిట్ ఇస్తామని నిర్మాతగా మాట ఇస్తున్నాను' అని అన్నారు.

## జీవనపోరాటన్ని తెలిపేలా ధన్ సాంగ్




యశ్ రాజ్ ఫిలిమ్స్ సంస్థ నిర్మిస్తున్న 'సయారా' మూవీ నుండి ఇప్పటికే నాలుగు పాటలు విడుదలయ్యాయి. ఈ సినిమాను మ్యూజికల్ హిట్ గా నిలపడం కోసం దర్శకుడు మోహిత్ సూరి నూరు శాతం కృషి చేస్తున్నారు. దానికి తగ్గట్టుగానే ఇంతవరకూ వచ్చిన పాటలన్నీ మంచి విజయాన్ని సాధించాయి. తాజాగా ఇందులోని 'ధన్' అనే పాట కోసం అర్జిత్ సింగ్, మిథున్, మోహిత్ సూరి తిరిగి కలిశారు.బాలీవుడ్ లో అర్జిత్ సింగ్ మిథున్ మోహిత్ ది సూపర్ హిట్ కాంబినేషన్. వీరి రూపొందించిన పాటలు చార్ట్ బస్టర్ లో చోటు సంపాదించుకున్నాయి. 'ఆషికి -2'లోని 'తుమ్ హి హొ' పాట ఇప్పటికీ సంగీత ప్రియులను అలరిస్తూనే ఉంది. అలానే 'జెహెర్, కలియుగ్, మర్డర్ 2, ఏక్ విలన్, హమారి అధూరి కహాని, హాఫ్ గర్ల్ ఫ్రెండ్, మలంగ్' చిత్రాలకు వీరు కలిసి పనిచేశారు. దాదాపు ఇరవై సంవత్సరాల సుదీర్ఘమైన ప్రయాణంలో మెమొరబుల్ సాంగ్స్ తమ నుండి వచ్చాయని, 'సయారా'లోని 'ధన్' సాంగ్ కూడా ఆ జాబితాలో చేరుతుందని మోహిత్ సూరి చెబుతున్నారు. జులై 1న ఈ పాట విడుదలై దగ్గర నుండి చక్కని అప్లాజ్ దక్కుతోంది. జీవితం పూలపాన్పు కాదు, ప్రేమలో, జీవితంలో పోరాటం చేయాల్సిందే అనే భావనతో 'ధన్' సాంగ్ సాగింది. అహాన్ పాండే హీరోగా పరిచయం అవుతున్న ఈ సినిమాలో అనీత్ పడ్డా హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా జులై 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది.

